వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 349 సోమవారం | 12 ఆగస్టు 2024 | పేజీలు : 08 | వెల రూ. 5



## ఏసీబీకి పట్టుబడిన ఏఈ

### రూ.6వేలు తీసుకుంటుండగా అదుపులోకి

పాలకుర్తి ఇరిగేషన్ ఏఈగా విధులు నిర్వహిస్తున్న గుగులోత్ గోపాల్‌ను ఏసీబీ అధికారులు సోమవారం రెడ్ హాండెడ్‌గా పట్టుకున్నారు. ఇటీవల జరిగిన బదిలీల్లో గోపాల్ గుడికుంట తండా గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్‌గా నియమితులయ్యారు. అయితే పాత బిల్లులు క్లియరెన్స్ చేసేందుకు మాజీ ఎంపీటీసీ బానోత్ యాకుబ్ నుంచి రూ.10వేలు డిమాండ్ చేశారు. దీంతో యాకుబ్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. సోమవారం హనుమకొండలోని నక్కలగుట్ట ఎస్‌బీఐ సమీపంలో రూ.6వేలు లంచం తీసుకుంటుండగా పక్కా ప్లాన్‌తో ఏసీబీ అధికారులు గోపాల్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఏసీబీ ఆఫీసుకు తరలించి విచారణ చేస్తున్నారు. - వరంగల్ వాయిస్, హనుమకొండ

# టార్గెట్ 2029



- బీజేపీ భారీ స్కెచ్
- రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా అడుగులు
- త్వరలో కొత్త అధ్యక్షుడి నియామకం
- బలమైన నాయకుడి కోసం అన్వేషణ
- ప్రముఖంగా 'ఈటల' పేరు
- కలిసొస్తున్న రాజకీయ అనుభవం

రాష్ట్రంలో అధికారంలోకి రావాలంటే బలమైన అధ్యక్షుడి అవసరం ఎంతైనా ఉందని భారతీయ జనతా పార్టీ భావిస్తోంది. 2029 అసెంబ్లీ ఎన్నికలే టార్గెట్‌గా ఆ పార్టీ పెద్దలు ఇప్పటినుంచే భారీ స్కెచ్ వేస్తున్నారు. రాష్ట్రంలో బీజేపీకి భారీ సంఖ్యలోనే ఫాలోవర్స్ ఉన్నందున దానిని ఓటు బ్యాంక్‌గా మార్చుకునేందుకు ఎత్తుగడలు వేస్తున్నారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లోనే రాష్ట్రంలో బీజేపీ పాగా వేయడం గ్యారెంటీ అని అందరూ భావించారు. అప్పటి ఆ పార్టీ చీఫ్ బండి సంజయ్ పాదయాత్రలు, ఇతర ప్రజాహిత కార్యక్రమాలతో పార్టీని అధికారం అంచుల వరకు తీసుకుపోయారు. కాని చివరి రోజుల్లో బండి సంజయ్‌ని అధ్యక్షుడి బాధ్యతల నుంచి తప్పించడంతో ఆ పార్టీకి కోలుకోలేని ఎదురు దెబ్బ తగిలింది. అధికారంలోకి వస్తామనుకున్న ఆ పార్టీ నేతలు రాష్ట్రంలో నాలుగో స్థానానికే పరిమితం కావాల్సి వచ్చింది. వీటన్నింటినీ బేరీజు వేసుకుంటూ ఆ పార్టీ పెద్దలు వ్యూహ రచన చేస్తున్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవంతోపాటు ప్రజల వద్దకే పార్టీని తీసుకుపోయే నాయకుడికోసం వెతుకుతున్నారు. అయితే ఈ పదవికి పార్టీలోని అనేక మంది సీనియర్లు పోటీ పడుతున్నప్పటికీ ప్రముఖంగా ఈటల రాజేందర్ పేరే వినిపిస్తుంది. ఈ నెలాఖరులోగా ఆయన ఎన్నిక ఖరారు కావచ్చన్న ప్రచారం సాగుతోంది.

- వరంగల్ వాయిస్, వరంగల్

వివరాలు 2లో..



2 లో..

## పనుల్లో వేగం పెంచండి

కాళోజీ కళాక్షేత్రం పనులు నిర్ణీత గడువులో పూర్తి చేయాలి

హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య


## కాశీ విశ్వేశ్వర స్వామికి అభిషేకం



8లో..



2 లో..



## తాను వేసిన కంచె బలి తీసుకుంది

విద్యుత్ తీగ తగిలి రైతు మృతి

చిన్న ముప్పారంలో విషాద సంఘటన

# టార్గెట్ 2029

## బీజేపీ భారీ స్కెచ్



**రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా అడుగులు**
**త్వరలో కొత్త అధ్యక్షుడి నియామకం**
**బలమైన నాయకుడి కోసం అన్వేషణ**
**ప్రముఖంగా 'ఈటల' పేరు**
**కలిసొస్తున్న రాజకీయ అనుభవం**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** భారతీయ జనతా పార్టీ తెలంగాణ చీఫ్ గా మాజీ మంత్రి, మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. రాష్ట్ర అధ్యక్షుడిగా బీసీ సామాజిక వర్గానికి చెందిన వారికి ప్రాధాన్యం ఉంటుందని బీజేపీ నేతలు ఇప్పటికే ప్రకటించిన నేపథ్యంలో ఈటల రాజేందర్ పేరు తెరమీదకు వస్తోంది. తెలంగాణ రాజకీయాలపై పూర్తి అవగాహన, అనుభవం కలిగిన నేతగా గుర్తింపు ఉన్న ఈటలవైపే కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా కూడా ముగ్గు చూపుతున్నట్లు బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. కాంగ్రెస్ పార్టీతో పాటు బీఆర్ఎస్ పార్టీని దీటుగా ఎదుర్కోవాలంటే ఈటెల రాజేందర్ లాంటి వారు అధ్యక్షుడిగా ఉంటేనే సాధ్యమవుతుందని అధిష్టానం నమ్ముతోంది. ఈ క్రమంలో ఆయన పేరు దాదాపు ఖరారు అయిందని బీజేపీలో ప్రచారం సాగుతోంది.

### 2029 ఎన్నికలే లక్ష్యంగా..

రాష్ట్రంలో 2029లో నిర్వహించనున్న అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా బీజేపీ అడుగులు వేస్తోంది. 2024 అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాష్ట్రంలో బీజేపీకి మంచి ఊపు వచ్చింది. దానిని అలాగే కొనసాగిస్తే అదికారం పక్కా అని అందరూ భావించారు. ఇది అప్పటి బీజేపీ చీఫ్ బండి సంజయ్ వల్లే సాధ్యమైందని అందరికీ తెలిసిందే. పాదయాత్రలు, ప్రజా హిత కార్యక్రమాలతో పార్టీని అన్ని వర్గాలకు చేరువ చేయడంలో సంజయ్ పూర్తి స్థాయిలో విజయం సాధించారనే చెప్పవచ్చు. పార్టీని విజయ తీరాలకు చేర్చే సమయంలో బండి సంజయ్ ని అధ్యక్ష పదవి నుంచి తొలగించి పార్టీ అధిష్ఠానం తప్పుచేసింది. దీంతో తెలంగాణలో అధికారంలోకి వస్తున్నామంటూ గొప్పలు చెప్పుకుప్ప బీజేపీ నాలుగో స్థానానికి పరిమితమైంది. అయితే ఇలాంటి తప్పిదాలు తిరిగి జరుగకుండా ఇప్పటినుంచే రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి చర్యలు చేపడుతోంది.



### నిజాం కోటపై కమలం జెండా..

నిజాం కోటపై కమలం జెండా ఎగురేసేందుకు బీజేపీ నేతలు కొన్నేళ్లుగా ఎదురుచూస్తున్నారు. ప్రతి ఐదేళ్లకు జరిగే ఎన్నికల్లో బీజేపీ ఓటు బ్యాంక్ పెంచుకుంటుంది తప్ప ఆశించిన స్థాయిలో బలోపేతం కాలేకపోతోంది. ఈసారి బలమైన నాయకత్వంలో తెలంగాణలో పాగా వేసేందుకు కేంద్ర నాయకత్వం అడుగులు వేస్తోంది. ఈ క్రమంలోనే రాష్ట్రానికి కొత్త అధ్యక్షుడిని నియమించాలని ఆ పార్టీ భావిస్తోంది. అయితే నూతన అధ్యక్షుడిగా ఎవరు రాబోతున్నారనే చర్చ బీజేపీలో హాట్ టాపిక్ గా మారింది. గ్రామస్థాయి క్యాడర్ లో నిస్తేజం నెలకొన్న నేపథ్యంలో త్వరలోనే అధ్యక్షుడి నియామకం ఉంటుందని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

### జోడు పదవులతో బిజీ..

ప్రస్తుతం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులుగా కిషన్ రెడ్డి కొనసాగుతున్నారు. కేంద్రమంత్రిగా, జమ్ము కాశ్మీర్ ఎన్నికల ఇంచార్జిగా ఆయన అదనపు బాధ్యతలు మోస్తున్నారు. దీంతో రాష్ట్రంలో ఉండే నేతలకు ఆయన ఎక్కువ సమయాన్ని కేటాయించలేకపోతున్నారు. ఇదే విషయాన్ని కిషన్ రెడ్డి సైతం అధిష్టానానికి విన్నవించుకున్నారని పార్టీలో ప్రచారం నడుస్తోంది. వీలైనంత త్వరగా తనను రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తప్పించి కొత్తవారికి కట్టబెట్టాలని ఆయన కోరారట. దీంతో బీజేపీ నాయకత్వం అనుభవజ్ఞులైన నేతల కోసం అన్వేషణ ప్రారంభించారని తెలుస్తోంది. ఈ పదవి కోసం పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. తమకు ఒక్క అవకాశం కల్పించాలని, వినూత్న కార్యక్రమాల ద్వారా ప్రజలకు పార్టీని చేరువ చేస్తామని చెబుతున్నారట. అయితే బీజేఎల్పీ నేతగా రెడ్డి సామాజిక వర్గానికి అవకాశం ఇచ్చినందున ఈ సారి బీసీ నేతనే అధ్యక్షుడిని చేయాలని అధిష్ఠానం నిర్ణయించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో కాబోయే రాష్ట్ర అధ్యక్షుడు ఈటల అంటూ ప్రచారం సాగుతోంది.

# పనుల్లో వేగం పెంచండి

## కాళోజీ కళాక్షేత్రం పనులు నిర్ణీత గడువులో పూర్తి చేయాలి

## హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కాళోజీ కళాక్షేత్రం పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు ఆయా శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనులను కలెక్టర్ జీడబ్ల్యుఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనులు జరుగుతున్న కాళోజి కళాక్షేత్రంలోని ఆడిటోరియం పెయింటింగ్స్, టైల్స్, ఎలక్ట్రికల్, ప్లంబర్, ఫ్యాబ్రికేషన్ తదితర పనులను కలెక్టర్ పరిశీలించి వాటికి సంబంధించిన పనుల పురోగతి వివరాలను అధికారులను, నిర్మాణ సంస్థల ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, పనిచేసే కార్మికుల సంఖ్యను పెంచి పనులను త్వరగా పూర్తిచేయాలన్నారు. ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ భీమ్ రావు, కుడా సీఓ అజిత్ రెడ్డి సంబంధిత అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## తాను వేసిన కంచె

# బలి తీసుకుంది

**విద్యుత్ తీగ తగిలి రైతు మృతి**
**చిన్న ముప్పారంలో విషాద సంఘటన**



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** అన్నదాతకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్న వానరాల నుంచి తన పెసర పంటను రక్షించుకోవాలన్న ఉద్దేశంతో ఏర్పాటు చేసిన విద్యుత్ కంచే సదరు రైతు మృతికి కారణమైంది. ఈ విషాద సంఘటన మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం చిన్న ముప్పారం గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెలితే.. గ్రామంలో కోతుల బెడద అధికంగా ఉండడంతో రైతు సోమయ్య(60) తాను సాగు చేసిన పంటకు రక్షణగా విద్యుత్ తీగలతో కంచె ఏర్పాటు చేశారు. ఈ విద్యుత్ తీగలే రైతు సోమయ్య పాలిట మృత్యు తీగలయ్యాయి. రైతు విద్యుత్ షాక్ తో విలవిలలాడుతుంటే తాను పెంచుకున్న శునకం యజమానిని రక్షించే ప్రయత్నం చేసి అది కూడా మృత్యువాత పడి యజమానిపై తన విశ్వాసాన్ని చాటుకుంది. మూగజీవాలను చేరదీస్తే చివరి వరకు తోడుంటాయనేందుకు ఈ ఘటనే ప్రత్యక్ష నిదర్శనంగా నిలుస్తోంది. ఈ ఘటనలో ఒక కోతి కూడా మృతి చెందింది. పంట కోత సమయంలో కోతులనుంచి రక్షణకోసం రైతులు విద్యుత్ కంచెలు ఏర్పాటు చేసుకోవడం ఇక్కడ పరిపాటిగా మారాయి. సోమయ్య మృతితో ఇనుగుర్తి మండలంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. ప్రభుత్వం తక్షణం స్పందించి కోతుల బారి నుంచి పంటలక రక్షణ కల్పించాలని స్థానిక రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.



# జీవో 46 రద్దు చేయాలి

## బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేష్ రెడ్డి

**బాధితులతో కలిసి**
**మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతి**

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ సెక్రటేరియట్ లో జీవో 46 బాధితులతో కలిసి బీఆర్ ఎస్ నేత ఏనుగుల రాకేష్ రెడ్డి సోమవారం శాసన సభ సబ్ కమిటీ మెంబర్, మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిశారు. మాజీ మంత్రి కేటీఆర్ చొరవతో బాధితులతో కలిసి బృందంగా వెళ్లినట్లు రాకేష్ రెడ్డి ప్రకటించారు. జీవో 46తో కలుగుతున్న నష్టంపై మంత్రికి వినతి పత్రం అందజేశారు. రద్దు చేయడం, న్యూమరికల్ పోస్ట్ లతో న్యాయం చేయడంపై మంత్రితో చర్చించారు. జీవో 46తో గ్రామీణ విద్యార్థులకు కలుగుతున్న నష్టంపై మంత్రికి వివరించారు. మంత్రి సైతం సానుకూలంగా పరిశీలిస్తామని, శాసన సభ సబ్ కమిటీలో చర్చిస్తామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. ఈ విషయంపై అసెంబ్లీలో అలాగే శాసన సభ సబ్ కమిటీలో చర్చించాలని రాకేష్ రెడ్డి కోరారు. అవసరమైతే మళ్ళీ వచ్చి సవివరంగా వివరిస్తామని, సాంకేతిక సమస్యలపై సమాలోచన చేయడానికి సిద్ధమని, ఎటువంటి పత్రాలు సమకూర్చడానికి అయిన సిద్ధంగా ఉన్నామని రాకేష్ రెడ్డి ప్రకటించారు. ఈ నెల 19న జీవో 46 పై హైకోర్టులో జరిగే విచారణకు ప్రభుత్వ తరుపు అడ్వకేట్ జనరల్ హాజరయ్యేలా సీఎం రేవంత్ రెడ్డి చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ యూనివర్సిటీల పరిరక్షణకు ఉద్యమిస్తాం

## ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర యూనివర్సిటీల ఇంచార్జి రెహమాన్



**వరంగల్ వాయిస్, కేయూ :** తెలంగాణ ప్రభుత్వం తక్షణమే ప్రభుత్వ యూనివర్సిటీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీల ఇంచార్జి రెహమాన్ అన్నారు. ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు ఎదుట ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జెండాను ఎగురవేసిన రెహమాన్, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో విద్యార్థులను, యువకులను ఏకం చేసి బ్రిటిష్ వారిని తరిమిన చారిత్రక నేపథ్యం వున్న సంఘం ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. 1936, ఆగస్టు 12న ఏర్పడిన ఏఐఎస్ఎఫ్ విద్యారంగ సమస్యలపై అలుపెరుగని ఉద్యమాలు నిర్వహిస్తోందని తెలిపారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా యూనివర్సిటీలు నిర్లక్ష్యానికి గురయ్యాయని, యూనివర్సిటీల విద్యార్థుల పట్ల ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించిందని రెహమాన్ తెలిపారు. గత ప్రభుత్వం వైఫల్యాలపై ప్రజలను చైతన్యపరిచి, పోరాటాలు నిర్వహించిన ప్రభుత్వ యూనివర్సిటీలపై నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని రెహమాన్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలలో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని, పెంచిన పీజీ, పీహెచ్ డీ ఫీజులు తగ్గించాలని కోరారు. పూర్తి స్థాయి వీసీలను నియమించి నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా కార్యదర్శి భాషబోయిన సంతోష్ మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలని, పూర్తి స్థాయిలో వీసీని నియమించాలని, విద్యార్థులకు హాస్టల్ సౌకర్యాలు మెరుగు పరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి ప్రణీత్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల చరణ్, కుక్కల కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి కసరబోయిన రవితేజ, జిల్లా సమితి సభ్యులు సీపతి వినయ్, కేయూ నాయకులు చరణ్, తిలక్, సాయి, ప్రవీణ్, గౌతమ్, చందు, వినయ్, సాయి ప్రకాష్, సురేష్, మనోజ్ పాల్గొన్నారు.

# లేబర్ కార్డుల పేరుతో అక్రమ దందా

## బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి రామకృష్ణ



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండలంలో కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు కేంద్ర ప్రభుత్వం ద్వారా జారీ చేయబడే లేబర్ కార్డులను లేబర్ కార్డు జారీ కావడానికి అయ్యే రుసుం కంటే ఎక్కువ వసూలు చేస్తున్నారని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి నరహార శెట్టి రామకృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని జీపీ కార్యాలయ ఆవరణలో సోమవారం ఆయన మాట్లాడుతూ లేబర్ కార్డు లబ్ధిదారుల కుటుంబంలో ప్రసవం కానీ, మరణం గాని సంభవించిన ఇన్సూరెన్స్ క్లైమ్ చేపిస్తామని చెప్పి అధిక మొత్తంలో డబ్బులు తీసుకున్నట్లు ఆరోపించారు. ఇటీవల కాలంలో ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబాల వారి దగ్గర లేబర్ కార్డు ద్వారా ఇన్సూరెన్స్ క్లెయిమ్ వచ్చిన డబ్బులలో సగం వాటాగా వసూలు చేస్తున్నారని, దీనికి ఏఎల్ఓ కార్యాలయంలోని అధికారులు కూడా వారికి సహకరిస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు ఇంకోసారి పునరావృతం కాకుండా ఉండాలంటే ఏఎల్ఓ కార్యాలయానికి సంబంధించిన ఉన్నత అధికారులు దర్యాప్తు చేసి ఇలాంటి వసూళ్లకు పాల్పడిన వ్యక్తులను,వీరికి సహకరిస్తున్న అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే భారతీయ జనతా పార్టీ తరపున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పు రాజు, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కొత్తపల్లి శ్రీకాంత్, మాజీ చేనేత సెల్ జిల్లా అధ్యక్షుడు బాసాని విద్యాసాగర్, ఓబీసీ మోర్చా మండల ఉపాధ్యక్షుడు అనుమండ్ల రమేష్, బూత్ అధ్యక్షుడు మేకల సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉరేసుకొని వృద్ధుడి ఆత్మహత్య



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** అనుమానాస్పధ స్థితిలో ఉరి వేసుకొని మృతి చెందిన విషాద సంఘటన మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని రామన్నపేట కాలనీలో చోటుచేసుకుంది.బానోత్ బిక్కు నాయక్ (82) ఒంటరిగా జీవిస్తూ ఉదయం అల్పాహారం చేసి తలుపులు దగ్గరికి వేసి ఇంట్లో లోని ఇనుప రాడ్ కు ఉరి వేసుకొని మృతి చెందారు. మృతుడి కాళు భూమికి అనుకొని ఉండడంతో బంధువులు పలు అనుమానులు వ్యక్తం చేస్తున్నారు. మృతుడికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కూతుళ్లు, కుమారులు ఇద్దరు ఆర్టీసీలో డ్రైవర్లుగా విధులు నిర్వహిస్తూ వారు పంపించే డబ్బులతో ఒంటరిగా ఉంటున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృత దేహాన్ని పరిశీలించారు. ఒంటరితనాన్ని భరించలేక వృద్ధుడు మనస్థాపానికి గురై ఇంట్లోనే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు తెలిపారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# శ్రీ మహాదేవ స్వామి ఆలయంలో భక్తుల సందడి



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** మండల కేంద్రంలో గల శ్రీ మహాదేవ స్వామి దేవాలయ ప్రాంగణంశ్రావణమాసం రెండవ సోమవారం భక్తులతో కిటకిటలాడింది. శ్రావణమాసం పురస్కరించుకొని మహిళలు భక్తులు తెల్లవారుజామున ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు, అర్చన, నైవేద్యాలు సమర్పించారు. ఆలయ పూజారి పిండిప్రోలు శ్రీనివాస్ శర్మ నేపథ్యంలో ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు భక్తులు కుటుంబ సభ్యులతో తరలిరావడంతో ఆలయంలో సందడి నెలకొంది. శివుడికి ఇష్టమైన రోజు సోమవారం కావడం విశేషం. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కూరెళ్ల పెద్ద ఉపేందర్ గుప్తా రేణుక దంపతులు, లాగిశెట్టి లింగయ్య, ఆకుల జ్యోతి, కొన్నే రమ, గందే మంజుల, జానకి తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ జిల్లా లీగల్ సెల్ కమిటీనియమాకం




**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ వరంగల్ జిల్లా కమిటీకి చైర్మన్ గా శామంతుల శ్రీనివాస్, కన్వీనర్‌గా కొక్కొండ రమేష్ నియమితులయ్యారు. ఈ మేరకు నియామక పత్రాన్ని సోమవారం జిల్లా, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ధ్రువకరించారు. అలాగే కమిటీ వైస్ ఛైర్మన్లు, జాయింట్ కన్వనర్లను నియమించారు. వైస్ చైర్మన్లుగా ఈ. ఆనంద్ మోహన్, మొహమ్మద్ ఆజం, గునిగంటి శ్రీనివాస్, ఎజ్జగిరి సురేష్, కొడిదల సంజయ్ కుమార్, గంప వెంకట రమణ కాగా, జాయింట్ కన్వీనర్లుగా జీవీ రమణ మూర్తి, గన్ను హరి హర కుమార్, ఎం.శ్రీనాథ్ బాబు, రొడ్డ అమృత్ రావు, రాచర్ల సురేష్, మొహమ్మద్ జాని నియమిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చట్టపరమైన, మానవ హక్కులు, ఆర్ టీఐవిభాగం రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు నిరంతరం పార్టీ ఆదేశాలను పాటిస్తామని, తమ నియామకానికి కృషి చేసిన రాష్ట్ర మంత్రులకు, ఎంపీలకు, ఎమ్మెల్యేలకు, ఉమ్మడి జిల్లా ముఖ్య లీగల్ సెల్ న్యాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

# కొత్త ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయాలి

## కార్పొరేటర్ మరుపల్ల రవి



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** రాత్రి వేళలో తరచుగా కరెంట్ సరఫరా నిలిచిపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే మళ్లీ ఒక కొత్త ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయాలని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి రంగశాయిపేట ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ ఏడి సర్వేశంకు సోమవారం వినతిపత్రం అందజేశారు. గాంధీ బొమ్మ వద్ద గల ఎలక్ట్రికల్ ట్రాన్స్ పార్మర్ పరిధిలో ఎక్కువగా విద్యుత్ కలెక్షన్ ఉండటం వల్ల లోడ్ ఎక్కువై కరెంటు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. రాత్రి, ఉదయం, మధ్యాహ్నం వేళల్లో కరెంటు ఉండటం లేదని, ప్రజలు రాత్రి వేళలో జాగరణ చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంట్ పై ఆధారపడిన వ్యాపారస్తులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కార్పొరేటర్ మరుపల్ల రవి ఏడీ సర్వేశంకు తెలిపారు. వినతి పత్రంపై ఏడీ సర్వేశం స్పందిస్తూ మంకీ ఫుడ్ కోర్టు ప్రాంతంలో నూతనంగా ట్రాన్స్ పార్మర్ ఏర్పాటు చేయుటకు ప్రణాళిక రూపొందించి మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో స్థానిక నాయకులు ఆవునూరు వీరేశం, ఆవునూరు కుమార్ స్వామి, చిలుపూరి నగేష్ ఉన్నారు.

# స్నేహ పూర్వకమైన ఆటలో గెలుపోటములతో పని లేదు

## ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

## ఉత్సాహంగా పోలీస్, ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా పోలీస్ టీం వర్సెస్ ప్రెస్ టీంల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్ ఉత్సాహంగా సాగింది. జిల్లా కేంద్రంలోని స్థానిక ఎన్టీఆర్ స్టేడియం మైదానంలో పోలీస్ వర్సెస్ ప్రెస్ మధ్య నిర్వహించిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ప్రారంభించారు. టాస్ గెలిచిన ప్రింట్ మీడియా జట్టు మొదటగా బ్యాటింగ్ చేపట్టారు. మొదట బ్యాటింగ్ చేసిన ప్రెస్ జట్టు నిర్ణీత 12 ఓవర్లకు 10 వికెట్స్ కోల్పోయి 49 పరుగులు చేయగా అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన పోలీస్ జట్టు నిర్ణీత 8 ఓవర్లలో 1 వికెట్ ను కోల్పోయి 50 పరుగులు చేయడంతో పోలీస్ జట్టు విజయం సాధించింది. అనంతరం ఎలక్ట్రానిక్ మీడియాతో పోలీస్ జట్టు ఆడటం జరిగింది. ఎలక్ట్రానిక్ మీడియా జట్టు మొదటగా బ్యాటింగ్ చేపట్టారు. మొదట బ్యాటింగ్ చేసిన ఎలక్ట్రానిక్ మీడియా జట్టు నిర్ణీత 12 ఓవర్లకు 10 వికెట్స్ కోల్పోయి 62 పరుగులు చేయగా అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన పోలీస్ జట్టు నిర్ణీత 11 ఓవర్లలో 6 వికెట్స్ ను కోల్పోయి 63 పరుగులు చేయడంతో పోలీస్ జట్టు విజయం సాధించింది. చివరిగా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సంయుక్తంగా కలిసి పోలీస్ టీంతో మ్యాచ్ ఆడటం జరిగింది. మొదట పోలీస్ జట్టు బాటింగ్ ఎంచుకొని 12 ఓవర్లకు 78 పరుగులు తీయడం జరిగింది. అనంతరం మీడియా జట్టు 40 పరుగులకు అల్ అవుట్ అయ్యారు. ప్రజలను సన్మార్గంలో నిండిపించడంలో పోలీస్, మీడియా చాలా కీలక పాత్ర పోషిస్తారని ఎస్పీ అన్నారు.స్నేహపూర్వమైన ఆటలో గెలుపోటములు ముఖ్యం కాదని ఎస్పీ అన్నారు. ప్రతి సంవత్సరం ఒక సారి ఈ విధంగా క్రికెట్ మ్యాచ్ కండెక్ట్ చేయడం ద్వారా ప్రతి ఒక్కరికీ ఆట విడుపుతో పాటు మంచి టీమ్ స్పిరిట్ వస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ తిరుపతి రావు, డీఎస్పీ శ్రీనివాస్ లు, ఆర్ఐలు, సీఐలు, ఎస్ఐలు, పాత్రికేయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పామాయిల్ రైతులకు నష్టం రానివ్వం

## ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో పామాయిల్ సాగు రైతులకు ఎటువంటి నష్టం రానివ్వమని ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పలు పత్రికలలో నూనె దిగుబడి , రవాణా పలు విషయాలలో అనుమానాలు తలెత్తే విధంగా కథనాలపై చైర్మన్ రాఘవ రెడ్డి వివరణ ఇచ్చారు. ఆయిల్ ఫామ్ సాగులో ఇప్పటికే దశాబ్దాలుగా అనుభవం ఉన్న ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులకు అవగాహన ఉందన్నారు. వరంగల్, కరీంనగర్, మహబూబ్ నగర్, మెదక్ జిల్లాల్లో ఆయిల్ పామ్ సాగు విస్తరణ పెంచాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ద్వారా ఇతర ప్రాంతాల రైతులకు ఇచ్చే సదుపాయాలు కల్పిస్తుందని జంగా రాఘవ రెడ్డి అన్నారు. ఈ జిల్లాలోని ఆయిల్ పామ్ గెలలను ప్రాసెసింగ్ చేయడానికి ప్రస్తుతం రాష్ట్రంలో అశ్వారావుపేట, అప్పారావు పేట మిల్ లే అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఇప్పటికే డిమాండ్ కు అనుగుణంగా సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలంలోని నర్మెటలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ మిల్లును నిర్మిస్తున్నారని, త్వరలోనే అందుబాటులో కి రానుందని పేర్కొన్నారు. తొర్రురు, ఇంకా నాలుగు ప్రాంతాల్లో ప్రాసెసింగ్ మిల్లుల ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. ఇతర జిల్లాల నుంచి వచ్చే నూతన ఆయిల్ పామ్ గెలల వల్ల అశ్వారావుపేట మిల్ లో ప్రాసెసింగ్ జరుగుతుందని, ఇది ఖమ్మం ఉమ్మడి జిల్లాల ఆయిల్ పామ్ సాగు రైతుల పై ప్రభావం చూపదని అన్నారు. ఈ విషయంలో రైతులు ఎటువంటి అనుమానాలు, అపోహలకు పోవద్దని అన్నారు. రైతును రాజు చేసేందుకు ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు ఇంకో రైతును నష్టం చేయడానికి కాదని చైర్మన్ జంగా రాఘవ రెడ్డి అన్నారు. పత్రికలలో వస్తున్నట్లు ఏదో ప్రైవేటు కంపెనీలకు లాభం చేకూర్చే ఉద్దేశ్యం మా ప్రభుత్వానికి లేదన్నారు. స్వయంగా రైతు బిడ్డనైనా తాను ఎట్టి పరిస్థితిలో ఆయిల్ పామ్ రైతాంగానికి నష్టం రానివ్వని భరోసా ఇచ్చారు.

# అంజయ్యకు సీఎం మెడల్

## అభినందించిన ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** సీఎం మెడల్‌కు ఎంపికైన అంజయ్యను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ సోమవారం అభినంధించారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లక్నోలో ఫిబ్రవరి12 నుంచి 16 వరకు జరిగిన 67వ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్ ఆంటి సబోటేజ్ చెక్ (anti sabotage check)కు అల్ ఇండియా లెవల్ లో ఏఎస్పీ ఆంటి సబోటేజ్ చెక్ కు విన్నర్ ట్రోపి రావడం జరిగింది. మహబూబాబాద్ జిల్లా బాంబ్ స్క్వాడ్ విభాగానికి చెందిన కె.అంజయ్య పోలీస్ బెస్ట్ కోచ్, సీఎం మెడల్ కు ఎన్నికైనందుకు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ జిల్లా పోలీస్ కార్యాలయంలో అంజయ్యను శాలువా కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్, రిజర్వ్ ఇన్ స్పెక్టర్స్ అనిల్, భాస్కర్, సోములు, నాగేశ్వర్రావు పాల్గొన్నారు.

# స్పందించారు.. తొలగించారు..

## వరంగల్ వాయిస్ కథనానికి స్పందన

**వరంగల్ వాయిస్, మల్హర్ :** అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ అనే శీర్షికన వరంగల్ వాయిస్ దిన పత్రికలో శనివారం ప్రచురించిన కథనానికి మండల పరిషత్ అధికారులు స్పందించారు. ఎంపీడీఓ శ్యామ్ సుందర్, ఎంపీఓ విక్రమ్ కుమార్ ఆదేశాల మేరకు కొండంపేట కార్యదర్శి చీర్ల రజిత, ఫీల్డ్ అసిస్టెంట్ మహేష్ సోమవారం పంచాయతీ సిబ్బంది తో కుంభంపల్లి గ్రామంలో డ్రైనేజీలలో పేరుకుపోయిన చెత్తను, పిచ్చి మొక్కలను శుభ్రం చేపించారు. తమ సమస్యను అధికారుల దృష్టి కి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేసిన వరంగల్ వాయిస్ దినపత్రికకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.


వరంగల్ వాయిస్, మల్హర్ : మండలంలోని కొండంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని కుంభంపల్లి గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. గత నెలలో కురిసిన భారీ వర్షాలకు డ్రైనేజీలో చెత్త పేరుకుపోయి పిచ్చి మొక్కలు పెరిగిపోవడంతో డ్రైనేజీ నీరు ఇళ్ల పక్క నుంచి ప్రవహిస్తుంది. సర్పంచుల పదవి కాలం ముగిసినప్పటి నుంచి గ్రామం వైపు కన్నెత్తి చూసిన వారు లేరని, ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, గ్రామ ప్రజలు కోరుతున్నారు.
వరంగల్ వాయిస్
epaper.warangalvoice.net
10 Aug 2024 - Page 4



# మందకృష్ణకు ఘన స్వాగతం పలకాలి



**వరంగల్ వాయిస్, నడికూడ :** ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పు అనంతరం ముఖ్య నాయకులతో సంప్రదింపులు జరిపి వర్గీకరణ అంశం త్వరత్వరన పూర్తి చేయాలని కోరుతూ ప్రముఖులను కలిసి రేపు హైదరాబాద్ కు వస్తున్న దండోరా దళపతి మందకృష్ణ మాదిగకు ఘన స్వాగతం పలకాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి, నడికూడ మండల ఇంచార్జి ఏకు శంకర్ మాదిగ కోరారు. సోమవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కన్వీనర్ సంగాల సుమన్ మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఏకు శంకర్ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మాదిగల చిరకాల ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పు అనంతరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ముఖ్య నాయకులతో సంప్రదింపులు జరిపి వర్గీకరణ అంశం త్వరిత గతగా పూర్తి చేయాలని ప్రముఖులను కలిసి రేపు హైదరాబాద్ వస్తున్న మందకృష్ణ మాదిగకు ఘన స్వాగతం పలకడానికి మాదిగలు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు దుప్పటి ప్రవీణ్ మాదిగ, సంఘాల అఖిల్, దుప్పటి శ్రీకాంత్, దుప్పటి కార్తిక పాల్గొన్నారు.

# ఘనంగా మల్హర్ రావు జయంతి వేడుకలు



**వరంగల్ వాయిస్, మల్హర్ :** మండల అభివృద్ధి ప్రదాత స్వర్గీయ బెల్లంకొండ మల్హర్‌రావు 60వ జయంతి వేడుకలు సోమవారం మండలంలోని కొయ్యూరులో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతథిగా హాజరైన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు కొయ్యూర్‌్న ప్రధాన కూడలిలో ఉన్న మల్హర్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు మండల పరిషత్ అధ్యక్షుడిగా మల్హర్‌రావు మండల అభివృద్ధికి బీజం వేశారని గుర్తు చేశారు. నాగులమ్మ ఆలయం నుంచి మల్లారం తాడిచర్ల వరకు రోడ్లు నిర్మాణం కోసం అధికారులను ఎదిరించారని, ప్రజల అవసరాల కోసం ఎవరినైనా ఎదిరించవచ్చని గొప్ప సూక్తిని చాటారన్నారు. జల్ జంగల్ జమీన్ అనే నినాదంతో పోరాటం చేసిన కొమురం భీం స్ఫూర్తితో మల్హర్‌రావు ఈ ప్రాంత అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని తెలిపారు. అడవులు అడ్డంగా ఉన్నా రోడ్ల నిర్మాణం చేయించిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఆ తర్వాత జరిగిన అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ నాయకత్వంలోనే జరిగిందన్నారు. మండల ప్రజల కోసం ఆయన చేసిన సేవలకు గుర్తుగా ఆయన పేరునే మండలానికి పెట్టారని గుర్తు చేశారు. మాజీ జడ్పీటీసీ గోనె శ్రీనివాస్ రావు, మాజీ సింగిల్ విండో చైర్మన్ చెప్యాల రామారావు, నాయకులు అయూబ్ ఖాన్, రావుల కల్పన మొగిలి, సిద్ధి లింగమూర్తి, పంతకాని చంద్రకళ, యాదండ్ల రామన్న పాల్గొన్నారు.

# విద్యార్థులకు టై, బెల్టుల పంపిణీ



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులకు రూ.5 వేల విలువగల టై, బెల్టులు పంపిణీ చేశారు. వరంగల్ కు చెందిన సుప్రజా ఫార్మసీ యజమాని అచ్చ జనార్ధన్ తన పుట్టినరోజు సందర్భంగా చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్, సుప్రజా ఫార్మసీ యజమాని అచ్చ జనార్ధన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు తమకు తోచినంత ఏదో ఒక రకంగా దాతలు సహాయం చేయాలని అచ్చ సుదర్శన్ పిలుపునిచ్చారు. పాఠశాల ఉపాధ్యాయులు బి.రవీందర్, విద్యా వలంటీర్లు బాపూరావు, పరిశవేని జ్యోతి, అంగన్వాడీ టీచర్స్ భీముడు లక్ష్మీ, నందిపాటి సంధ్య, ఐఆర్పి రమేష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని రాయపర్తి గ్రామానికి చెందిన మాట్ల రఘు సోమవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందగా గ్రామ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు పర్నెం తిరుపతిరెడ్డి నివాళులర్పించారు. అతని కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం నింపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయిలో ఉప్పరపల్లి విద్యార్థుల ప్రతిభ

## వ్యాసరచన, ఉపన్యాస పోటీల్లో ప్రథమ, తృతీయ స్థానాలు



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లా వ్యాప్తంగా హైస్కూల్ విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి సీహెచ్ ద్రాక్షాయని మొదటి స్థానాన్ని, ఉపన్యాస పోటీలో 9వ తరగతి విద్యార్థి రెడ్డబోయిన కీర్తన తృతీయ స్థానాన్ని పొందినట్లు హెచ్ఎం తేజావత్ జయ తెలిపారు. ఈ జిల్లా స్థాయి పోటీలు వరంగల్ మట్టెవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో విద్యార్థులు ద్రాక్షాయని, కీర్తన, గైడ్ టీచర్ గజవెల్లి సుందర్ లను హెచ్ఎం, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. హెచ్ఎం జయ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా నిర్వహించిన స్వచ్ఛదనం- పచ్చదనం పోటీల్లో రెండు బహుమతులు ఉప్పరపల్లి విద్యార్థులు గెలుచుకోవడం సంతోషకరమని, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో అనేక పోటీలలో ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చూపడం ప్రశంసనీయమన్నారు. విద్యార్థులను తీర్చిదిద్దుతున్న టీచర్లను అభినందించారు. ప్రథమ, తృతీయ బహుమతులు పొందిన విద్యార్థులను, గైడ్ టీచర్ ను జిల్లా కలెక్టర్ వచ్చేవారం నిర్వహించే కార్యక్రమంలో సర్టిఫికెట్, మెమెంటో తో సత్కరించనున్నారని తెలిపారు. అభినందన కార్యక్రమంలో ఉపాధ్యాయులు శశిధర్, సంతోష్ కుమార్, బాలాజీ రావు, ఉదయ్ కుమార్, మొగిలి, జి.సుందర్, కె.మాధవి, రమాదేవి, వర్ధెల్లి సతీష్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయురాలు స్వప్న, జూనియర్ అసిస్టెంట్ జాహేద్ పాల్గొన్నారు.

# ఏకశిలా ప్రైమ్‌లో ఎన్నికల నిర్వహణ




**వరంగల్ వాయిస్, దామెర:** దామెరలోని ఏకశిల ప్రైమ్ పాఠశాలలో ఎన్నికల నిర్వహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన సిబ్బందికి, పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 700 మంది యువ ఓటర్లు వారి ఓటు హక్కును స్వతహాగా వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ గా ఏకశిల విద్యాసంస్థల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి పాల్గొని వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ప్రజాస్వామ్య విలువలను అలవర్చుకోవాలని, ప్రజాస్వామ్య పౌరులుగా వారి బాధ్యతను విద్యార్థులు గుర్తుంచుకోవాలని, విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని, ప్రభుత్వ పాలనాధికారాల గురించి సమగ్రంగా తెలుసుకోవాలని, నేటి విద్యార్థులు రేపటి భావి భారత పౌరులుగా ఎదగాలన్నారు. ఇలాంటి ఎన్నికల నిర్వహణ పాఠశాలలో నిర్వహించడం వలన విద్యార్థులకు ఎన్నికల పట్ల , సరైన నాయకుడిని ఎన్నుకోవడం పట్ల అవగాహన కలుగుతుందని తెలియజేశారు. ఎన్నికలో గెలుపొందిన స్కూల్ ప్యూపిల్ లీడర్ని, డిప్యూటీ స్కూల్ ప్యూపిల్ లీడర్ని అభినందించి వారి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. విధి నిర్వహణలో పాల్గొన్న పోలింగ్ సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ మణికుమార్, స్టాఫ్ ఇంచార్జి విజయ్ కుమార్, విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు



**వరంగల్ వాయిస్, మరిపెడ :** పట్టణంలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. సోమవారం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సౌజన్య రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ఈ సీజన్ లో వచ్చేటువంటి జబ్బులను ఎదుర్కోవాల్సిన విధానాన్ని విద్యార్థులకు తెలియజేశారు. తదుపరి ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుతున్న బాలబాలికలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థుల హైట్, బరువుల కొలతలు తీసుకున్నారు. పరీక్షలు నిర్వహించి విద్యార్థిని విద్యార్థులను తగు మాత్రలను ఇచ్చారు. తీవ్ర అనారోగ్యంతో ఉన్న విద్యార్థులను మహబూబాబాద్ జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు, సీనియర్ ఉపాధ్యాయులు రామ్మోహన్ బయగాని, ఏఎన్ఎం కళ్యాణి, ఉపాధ్యాయ బృందం జనార్ధనా చారి, దేవుల నెహ్రూ, స్వప్న, ప్రకాష్, శౌరి, రమేష్ రెడ్డి, లెనిన్, ప్రసాదరావు, జహీదా, సురేష్, బాబురావ్, రాజకుమారి, మంజుశ్రీ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మామను చంపిన అల్లుడు

## ములుగు జిల్లాలో ఘటన



**వరంగల్ వాయిస్, మంగపేట :** ములుగు జిల్లా మంగపేట మండలంలో దారుణం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. నీలాద్రిపేటలో అత్త మామపై అల్లుడు మల్లేశ్ కర్రతో దాడి చేశాడు. ఈ దాడిలో తీవ్ర గాయాలైన గొర్రె నర్సయ్య (60)ను హాస్పిటల్ కు తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు. దాడిలో తీవ్రంగా గాయపడిన మృతుడి భార్య, ఏటూరునాగారం సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రాథమిక చికిత్స నిమిత్తం తరలించగా పరిశీలించిన వైద్యులు. మెరుగైనవైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు తరలించారు.

# ఎంపీ కడియం కావ్యను కలిసిన కాంగ్రెస్ సీనియర్ నేత



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** వరంగల్ పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్యను సోమవారం హనుమకొండలోని ఆఫీసులో జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాపోలు రామ్మూర్తి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనిచేసే ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు ఉంటుందని, పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. త్వరలో ఎంపీ నిధి నుంచి అభివృద్ధి కోసం అధిక నిధులు ఇస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నేత రాపోలు పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

## జిల్లా సంక్షేమ శాఖాధికారిణి రాజమణి




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** విద్యార్థులు తమ భవిష్యత్తును నాశనం చేసే మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, చక్కటి భవిష్యత్తుపై దృష్టి సారించి విద్యద్వారా ఎదగాలన్నారు. సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హనుమకొండ జడ్పీహెచ్ఎస్ భీమారంలో విద్యార్థులకు ఏర్పాటుచేసిన 'సంస్కారవికాస శిక్షణ'కార్యక్రమంలో ముఖ్య తిథిగా హాజరైన డీడబ్ల్యూ రాజమణి మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే ఉత్తమమైన అలవాట్లు, ఆలోచనలు చేస్తే తమ భవిష్యత్తును ఉత్తమంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. నేటి సమాజంలో ఆల్కహాల్ తో పాటు అనేక మాదకద్రవ్యాలు రోజు రోజుకు విస్తృతమవుతున్నాయని, అలాంటి వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. సీడబ్ల్యూసీ సభ్యులు, సైకాలజిస్ట్ కజాంపురం దామోదర్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు ఉన్నతమైన ఆలోచనలు చేస్తూ సంపూర్ణ వ్యక్తిత్వాన్ని పుణికిపుచ్చుకొని ఎదగాలని, నిరంతరం ప్రణాళికాబద్ధంగా కష్టపడుతూ తమ లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. విద్యార్థులకు మాదక ద్రవ్యాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ తో అవగాహన కలిగించారు. ఎఫ్ఆర్ఓ రవికృష్ణ మాట్లాడుతూ సమాజంలో అనేకరకాల మత్తుపదార్థాలు ఎదుగుతున్న యువతను, విద్యార్థులను పెడదారిలోకి లాగుతున్నాయని, అలాంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. తర్వాత విద్యార్థులతో మత్తు పదార్థాలు, డ్రగ్స్ కు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి తేరాల యుగంధర్ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాజన్న, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యామ్ కుమార్, నరెడ్ల శ్రీధర్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, 120మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలి

## తాటిపాముల వెంకట్రాములు




**వరంగల్ వాయిస్, వరంగల్ :** సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అన్ని రంగాల్లో వెనుకకు నెట్టివేయబడిన బీసీల డిమాండ్స్ పరిష్కరించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు డిమాండ్ చేశారు. బీసీ డిమాండ్స్ డే సందర్భంగా సోమవారం వరంగల్ కలెక్టర్ కార్యాలయం ముందు బీసీ హెచ్ఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు వలబోజు వెంకన్న ఆధ్వర్యంలో జరిగిన ధర్నాకు ముఖ్య అతిథిగా విచ్చేసిన వెంకట్రాములు ప్రసంగిస్తూ దేశ జన గణనలో కుల గణన జరపాలని, చట్ట సభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, రెండు లక్షల కోట్లతో బీసీల సమగ్ర అభివృద్ధికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ డిక్లరేషన్ అమలు పరచడంలో నిర్లక్ష్యం చేయడం సహించరానిదన్నారు. యుద్ధ ప్రాతిపదికన రాష్ట్రంలో కులగణన జరపాలని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు. సంవత్సరానికి రూ.20 వేల కోట్లు కేటాయించి బీసీల సమగ్ర అభివృద్ధికి తోడ్పడాలన్నారు. బీసీలందరికీ సబ్సిడీ రుణాలు ఇవ్వాలని, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్, పాత బకాయిలు చెల్లించాలన్నారు. డిమాండ్లను పరిష్కరించనిచో పోరాటాలు ఉధృతం అవుతాయని వెంకట్రాములు హెచ్చరించారు. హక్కుల సాధన కోసం బీసీలు సమైక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు పంజాల రమేష్, వలబోజ వెంకన్న, పరికరాల రమేష్, కట్కోజుచంద్రశేఖర్, బచ్చల స్వప్న, భార్గవి, లక్ష్మీ, సరస్వతి, అనూష తదితరులు పాల్గొన్నారు.

# రేపటి మోటివేషన్ ప్రోగ్రాంకు జేడీ లక్ష్మీనారాయణ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండ రాజస్థాన్ కోటా మోషన్ ఐఐటీ, నీట్ జూనియర్ కాలేజీ ఆధ్వర్యంలో రేపు ఉదయం 10 గంటలకు అంబేద్కర్ భవన్‌లో ఇంటర్ విద్యార్థులకు మోటివేషన్ ప్రోగ్రాం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీబీఐ మాజీ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ విచ్చేయుచున్నారని మోషన్ జూనియర్ కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. ఈ మోటివేషన్ ప్రోగ్రాంలో ముఖ్యంగా విద్యార్థులు ప్రస్తుతం ఎదుర్కొంటున్న మానసిక ఒడిదొడుకులు అధిగమించేందుకు, విద్యార్థుల లక్ష్యసాధన కోసం జేడీ లక్ష్మీనారాయణ సూచనలు, సలహాలు ఇవ్వనున్నట్లు వేణుగోపాల్ గౌడ్ తెలిపారు.

# పోస్టాఫీస్ పథకాలపై అవగాహన



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** స్థానిక ప్రధాన తపాలా కార్యాలయంలో సోమవారం ప్రజలకు పోస్టాఫీస్ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పొదుపు, ప్రమాద బీమా, జీవిత బీమా, హెల్త్ ఇన్సూరెన్స్ పథకాలపై ప్రజలకు సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఉదయ్ కుమార్ పీఓ ఎన్పీడీసీఎల్, మూల రమాదేవి ఉప తపాలా పర్యవేక్షకురాలు, పవన్ కుమార్ పోస్టుమాస్టర్ హనుమకొండ, ప్రమోద్ కుమార్ ఐపీపీబీ మేనేజర్, తపాలా సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ జెండాను ఎగరవేసి దేశభక్తిని చాటుకుందాం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఎందరో త్యాగమూర్తుల ప్రాణత్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న ఈ స్వాతంత్రమని భారత దేశం పుణ్యభూమి, కర్మభూమి, ఈ పవిత్రగడ్డపై పుట్టినందుకు మనం ఎంతో గర్వించాలని ప్రముఖ సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ అన్నారు. ఈ దేశ ఔన్నత్యాన్ని, దేశ సమగ్రతను కాపాడవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటిపై, వ్యాపార, వాణిజ్య సముదాయాలపై మువ్వన్నెల జెండా ఎగరవేసి మన దేశభక్తిని చాటుకోవాలని ప్రముఖ సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కుల,మత ప్రాంతీయ భేదాలను మరచి ఈ దేశ సమగ్రతకు, శాంతికి పాటుపడ వలసిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# క్విట్ ఇండియా స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందాం

## ఆగస్టు 14న జన జాగరణ

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని రక్షించుకుందామని, కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సారంపల్లి వాసుదేవ రెడ్డి పిలుపునిచ్చారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ విధానాలకు నిరసనగా ఆగస్టు 14 రాత్రి హనుమకొండ చౌరస్తాలో జన జాగరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. సోమవారం సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ అధ్యక్షతన ప్రజాసంఘాల సంయుక్త సమావేశం రాంనగర్ లోని సుందరయ్య భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం సామాన్యులకు మాటల్లో, సంపన్నులకు కార్పొరేట్లకు చేతల్లో మూటలు వడ్డించే విధంగా మోడీ ప్రభుత్వం కేంద్రంలో బడ్జెట్ ను ప్రవేశపెట్టిందని దుయ్యబట్టారు. అత్యంత కీలకమైన వ్యవసాయం, పారిశ్రామిక రంగానికి ఈ బడ్జెట్ లో ప్రాధాన్యత ఇవ్వలేదని, అన్ని రంగాల్లో కార్పొరేట్లకే పెద్దపీట వేసిందని మండిపడ్డారు. ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలను ప్రైవేటీకరించకుండా పటిష్ట పరిచే చర్యలు నిర్దిష్టంగా ప్రకటించలేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటీకరణల్లో భాగంగానే సింగరేణి 61 బ్లాక్ లను ప్రైవేటు సంస్థలు కట్టబెట్టే ప్రక్రియను చేపట్టిందని ఆరోపించారు. అందులో భాగంగానే తెలంగాణలో ప్రతిష్టాత్మకమైన సింగరేణి శ్రావణపల్లి బ్లాకును వేలం వేయడానికి సిద్ధపడిందని, స్కీం వర్కర్స్ ను కార్మికులుగా గుర్తించలేదని, అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం పట్టించుకోలేదన్నారు. రైతులకు కనీస మద్దతు ధర



గ్యారెంటీ ఇవ్వలేదని, సుదీర్ఘ రైతు పోరాట ఫలితంగా రద్దు చేసిన రైతు చట్టాలను హామీ మేరకు నిర్దిష్ట చర్యలు తీసుకోలేదని, గ్రామీణ ఉపాధి హామీని బలోపేతం చేసే రకంగా చర్యలు చేపట్టలేదన్నారు. అనేక త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మారుస్తూ పార్లమెంట్ లో చట్టం చేసిందని, వేతనాల కోడ్ చట్టంతో కనీస వేతనాలు నిర్ణయించే మౌలిక విధానానికి తూట్లు పొడిచిందన్నారు. ఆహార వస్తువులు, నిత్యావసర వస్తువులపై జీఎస్టీ ఉపసంహరించాలని, పెట్రోల్, డీజిల్, కిరోసిన్, వంటగ్యాస్ పై కేంద్ర ఎక్సైజ్ సుంకాన్ని గణనీయంగా తగ్గించాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను విస్తరింప చేయాలని, 14 నిత్యావసర వస్తువులు దాని పరిధిలోకి విస్తరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం.చుక్కయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గాదె ప్రభాకర్ రెడ్డి, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వాంకుడోత్ వీరన్న, తెలంగాణ మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గొడుగు వెంకట్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎల్ దీప, రమలు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి



**వరంగల్ వాయిస్, మరిపెడ :** విద్యుత్ ప్రమాదాల పట్ల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ మహబూబాబాద్ జిల్లా అధికారి నరేష్ అన్నారు. డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్ ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం తొర్రుర్ డివిజన్ పరిధిలోని డోర్నకల్ నియోజక వర్గంలోని మరిపెడ, చిన్నగూడూరు, దంతాల పల్లి, నర్సింహులపేట మండలాలకుచెందిన విద్యుత్ శాఖ ఓ అండ్ స్టాఫ్ తో విద్యుత్ ప్రమాదాలపై ,పొలం బాట, విద్యుత్ అంతరాయల కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. మరిపెడ పట్టణంలో ఓ ఫంక్షన్ హాల్లో జరిగిన సమావేశంలో ఎస్ఈ పాల్గొని మాట్లాడారు. విద్యుత్ సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించి తగిన సూచనలు, ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు గురించి వివరించారు. అనంతరం సిబ్బందికి సేఫ్టీ జాకెట్స్ లను అందజేశారు. మరిపెడలో పొలం బాట కార్యక్రమంలో రైతులతో కలసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మరిపెడ సబ్ డివిజన్ ఏడీఈ లోక్ నాథ్ రెడ్డి, నెల్లికుదురు ఏడీఈ పాపిరెడ్డి, ఏఈలు, సబ్ ఇంజినీర్లు, సీనియర్ లైన్ ఇన్ స్పెక్టర్లు, లైన్ ఇన్ స్పెక్టర్లు, లైన్ మెన్లు, ఏఎల్ఎంలు, జేఎల్ఎంలు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల పొలం బాట



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** మండలంలో టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ ఆదేశాల మేరకు రైతు పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. క్షేత్ర స్థాయిలో విద్యుత్ వాడకంపై అవగాహన, విద్యుత్ సమస్యలపై రైతులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో రఘునాథపల్లి ఏడీఈ మాట్లాడుతు రైతులు లూసు లైన్లు, కిందికి వేలాడే లైన్లు తమ దృష్టికి తీసుకురావాలని, విద్యుత్ మోటార్లకు కెపాసిటర్ బిగించుకోవాలని, దీంతో విద్యుత్ ఆదా చేయవచ్చున్నారు. మోటార్ కు వెళ్లే సర్వీస్ వైరు అతుకులు లేకుండా ఉండి ఐఎస్ఐ ముద్ర గల స్టాండర్డ్ రేటెడ్ వైర్ ను వాడాలని, స్టార్టర్ బాక్స్ ప్లాస్టిక్ ది వాడి తడి చేతులతో ముట్టుకోవద్దని, డీటీఆర్ హెచ్ జీ ఫ్యూజ్ రైతులు మార్చకుండా విద్యుత్ శాఖకు ఫిర్యాదు చేయాలని తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమానికి ఏఈ రాహుల్, ఫోర్ మెన్ వీరాంజనేయులు, ఎల్ఐ స్వామి, లైన్ మెన్ వెంకట్ రెడ్డి, జూనియన్ లైన్ మెన్ జగదీశ్వర్, రైతులు యాదగిరి, సుమన్ రెడ్డి, సోమయ్య, చంద్రయ్య, వీరమల్లయ్య, చందర్, నాగరాజు, రాజు, రవి చందర్, సాలన్ రెడ్డి, శ్రీను, మనోజ్, నగేష్, లక్ష్మినారాయణ్, గజ్జల శీను వెంకటయ్య, రఘు, శంకరయ్య పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



**వరంగల్ వాయిస్, మద్దూర్ :** సిద్ధిపేట జిల్లా మద్దూర్ మండలం లద్నూర్ లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు సోమవారం నోట్ బక్స్ పంపిణీ చేశారు.లద్నూర్ కు చెందిన టీఎస్ టీపీఎస్ దాసరి మురళీధర్ రెడ్డి హైదరాబాద్ లో నివాసం ఉంటున్నారు. ఆయన త్లి దాసరి కృష్ణమ్మ ప్రథమ సంవత్సరీకం సందర్భంగా తల్లి జ్ఞాపకార్థం దాదాపు 20 వేల నోట్ బక్స్ ను తన సొంత గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు అందజేశారు. ఇదే పాఠశాలలో దాసరి మురళీధర్‌రెడ్డి తండ్రి కీ.శే.దాసరి లక్ష్మారెడ్డి 20ఏళ్లు ప్రధానోపాధ్యాయుడిగా పనిచేశారు. ఈ సందర్భంగా దాసరి మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యాధికులు కావడంతో మాకు విద్యాబుద్ధులు, మంచి ప్రవర్తన నేర్చి ఉన్నత స్థాయిలో స్థిరపడటానికి మార్గదర్శనం చేశారని, అదే విధంగా మన పాఠశాల విద్యార్థులు కూడా మంచి చదువులు చదివి ఉన్నత స్థాయిలలో స్థిరపడి మన పాఠశాలకు, గ్రామానికి పేరు తీసుకురావాలని కోరారు. అదే విధంగా వచ్చే సంవత్సరం కూడా విద్యార్థులకు చేయూతనందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.కృష్ణవేణి, ఆర్.వెంకట రెడ్డి, పి.అనిల్ కుమార్, కె.సత్తయ్య, జి.రఘు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని వరంగల్ షీ టీమ్ హెడ్ కానిస్టేబుల్ బి.సూర్యనారాయణ అన్నారు. ప్రభుత్వ హైస్కూల్ గ్రేన్ మార్కెట్ లో దాదాపు 100 మంది విద్యార్థులకు సైబర్ నేరాలు, మహిళలపై అత్యాచారాలు, విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఈవ్ టీజింగ్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన పెంచుకోవాలని అన్నారు. వసైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ1930కు ఫిర్యాదు చేయాలని, తెలియని వ్యక్తుల నెంబర్స్ నుంచి మహిళలకు ఇబ్బందుల ఎదురైనప్పుడు, ఎవరైనా మహిళలపై అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించినట్లైతే ధైర్యంగా షీ టీమ్ కుసమాచారం ఇవ్వాలని కోరారు. షీ టీమ్ మొబైల్ నంబర్స్ సీపీ వాట్సాప్ నంబర్ 8712685257, సీఐ వాట్సాప్ నెంబర్ 8712685142, ఎస్ఐ వాట్సాప్ నెంబర్ 8712685270 లకు ఫిర్యాదు చేయవచ్చని, వివరాలను గోప్యంగా ఉంచి నేరస్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి చర్య తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ నరసింహ రావు, స్కూల్ టీచర్స్ సృజన, మనోహర్, తిరిపతి, వీణ, షీటీమ్ నుండి హెడ్‌కానిస్టేబుల్ బి.సూర్యనారాయణ, జె.రాజేందర్,కానిస్టేబుల్ కే.వంశీకృష్ణ పాల్గొన్నారు.

# స్థానిక సంస్థలలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు కల్పించాలి

## నేదునూరి రాజమౌళి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** దేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ పాలకవర్గాలు బీసీల గణన చేయకపోవడం వల్ల వెనుకబడిన తరగతులు తీవ్రంగా ఆర్థిక రంగంలో రాజకీయ రంగంలో విద్య ఉద్యోగ రంగాలలో నష్టపోయాయని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి నేదునూరి రాజమౌళి పేర్కొన్నారు. సోమవారం బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సమితి పిలుపు మేరకు హనుమకొండ జిల్లా కలెక్టర్ కు బీసీ సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రాన్ని అందచేయడం జరిగింది. అనంతరం నేదునూరి రాజమౌళి మాట్లాడుతూ దేశ జనాభాలో 52శాతం ఉన్న ఓబీసీలకు పాలకవర్గాలు పేర్కొన్నట్లు కనీసం 42 శాతం రిజర్వేషన్లు కల్పించి బీసీ సామాజిక వర్గాన్ని దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలని డిమాండ్ చేశారు. వెనుకబడిన తరగతులకు బడ్జెట్ లో 20వేల కోట్లు కేటాయించాలని, గల్లీ నుంచి ఢిల్లీ వరకు స్థానిక సంస్థలలో చట్టసభలలో మేమెంతో మాకంత వాటా కల్పించాలని జనాభా దామాషా ప్రకారం బీసీలకు వాణిజ్య రంగంలో విద్యా ఉపాధి రంగంలో చట్టసభలలో రాజకీయ రంగంలో అవకాశాలు కల్పించాలని పేర్కొన్నారు. దేశంలో 1872లో జనాభా లెక్క జరిగింది. అది 1931 సంవత్సరంతో ముగిసిందని, అప్పటి బీసీ లెక్కలు మాత్రమే ఉన్నాయి తప్ప లెక్కలు తీయకపోవడం వలన బీసీ సమాజం అన్ని రంగాలలో అన్యాయానికి గురైందని, దీనిని సరి చేయవలసిన బాధ్యత పాలక నేతలపై ఉందని తెలిపారు. జనాభా ఆధారంగా



రిజర్వేషన్లు కల్పించని ఎడల సామాజిక తెలంగాణ ఏర్పాటు కోసం సామాజిక విప్లవోద్యమాలు పాలకవర్గాల మెడలు వంచక తప్పవని హెచ్చరించారు. ఆక్స్ పామ్ నివేదిక ప్రకారం 2020 సంవత్సరంలో దేశ సంపద 74 శాతం కేవలం 10 మంది చేతుల్లో కేంద్రీకృతం కావడం వల్ల పేదరికం పెరిగి సామాజిక కల్లోలాలకు దారితీస్తుందని ఆ పరిస్థితి రాకముందే వెనుకబడిన సామాజిక వర్గాలకు, కులాలకు, అన్ని రంగాలలో అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ కలిసిన వారిలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కన్వీనర్ బగ్గి రాజు, నాయకులు మునిగాల భిక్షపతి, ఎర్ర కుమారస్వామి, బీసీ హక్కుల సాధన సమితి కో కన్వీనర్ వి.తిరుపతి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన ఆర్యవైశ్య సంఘం నాయకులు




**వరంగల్ వాయిస్, రేగొండ :** మండలానికి చెందిన ఆర్యవైశ్య సంఘం నాయకులు సోమవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు మాడూరు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును శాలువాతో సన్మానించారు. అనంతరం మండలంలోని కోడవటంచ ఆలయ కమిటీలో ఆర్యవైశ్యులకు స్థానం కల్పించాలని, రేగొండ మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని వినతిపత్రం అందించారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సానుకూలంగా స్పందించి త్వరలోనే భవన నిర్మాణానికి నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి తణుకు రాజయ్య, యువజన సంఘం అధ్యక్షుడు జూలూరి గోవర్ధన్, ఆర్యవైశ్య సంఘం కోశాధికారి ఆకుల శ్రీనివాస్, యువజన సంఘం కోశాధికారి చిన్నాల సంపత్, యువజన సంఘం సంయుక్త కార్యదర్శి శ్రీరామ్ నరేష్, ఉటాంచ గ్రామ కమిటీ అధ్యక్షుడు గోరంట్ల వీరన్న, ప్రధాన కార్యదర్శి చకిలం రాజేష్, కోశాధికారి గోరంట్ల శ్రావ తదితరులు పాల్గొన్నారు.



# కంగువా ట్రైలర్ విడుదల

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటిస్తోన్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా ప్రాజెక్ట్ కంగువ. సూర్య 42వ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ మూవీకి శివ దర్శకత్వం వహిస్తున్నాడు. మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న కంగువ ట్రైలర్ రానే వచ్చింది. మేకర్స్ నేడు ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ఓ రహస్యమైన ద్వీపంలో గిరిజనులందరినీ నియంత్రించేందుకు క్రూరమైన అధిరన్, అతని గ్యాంగ్ దురాగతాలతో మొదలైంది.బాబీ డియోల్‌ను మునుపెన్నడూ చూడని అవతార్‌లో శక్తివంతమైన పాత్రలో కనిపిస్తుండగా.. అతడి గ్యాంగ్ నుంచి అమాయక ప్రజలను రక్షించేందుకు సూర్య ఎంట్రీ ఇచ్చే సన్నివేశాలు రోమాలు నిక్కపొడుచుకునేలా సాగుతూ సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తున్నాయి. కంగువలో బాలీవుడ్ భామ దిశాపటానీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. బాబీ డియోల్ ఉధిరన్ పాత్రలో నటిస్తున్నాడు. కంగువ రెండు పార్టులుగా రాబోతుండగా.. కంగువ పార్టు 1 ప్రపంచవ్యాప్తంగా అక్టోబర్ 10న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇప్పటికే లాంచ్ చేసిన కంగువ గ్లింప్స్ వీడియో, పోస్టర్లు సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్-యూవీ క్రియేషన్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. ఈ మూవీకి రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని నైజాం ఏరియాలో పాపులర్ టాలీవుడ్ ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ విడుదల చేస్తోంది.





# మళయాళ బ్యూటీల నటపథం

## పాత్ర చిన్నదైనా నటనకు సై

మలయాళ చిత్రపరిశ్రమకు చెందిన పలువురు యువ హీరోయిన్లు తమిళ చిత్రాల్లో నటించేందుకు ఏమాత్రం వెనుకంజ వేయడం లేదు. హీరో, దర్శకుడు, నిర్మాత, నిర్మాణ సంస్థ, ఆ సినిమాలో నటించే సహ నటీనటులు ఎవరు? ఇలా ఏ ఒక్క అంశాన్ని పరిగణనలోకి తీసుకోకుండా, స్టోరీకి అధిక ప్రాధాన్యత నిస్తున్నారు. ఆ పాత్ర చిన్నదా? పెద్దదా? అనే విషయాన్ని కూడా వారు పట్టించుకోవడం లేదు. ఈ విషయంలో నిఖిలా విమల్ , అన్నా బెన్, రజీషా విజయన్, పార్వతి తిరువోతులను ప్రధానంగా చెప్పుకోవచ్చు. 'వాళై' చిత్రంలో నటించిన నిఖిల, 'కొట్టుకాలి' మూవీలో నటించిన అన్నా బెన్ , తంగలాన్ సినిమాతో పార్వతి అచ్చం గ్రామీణ మహిళలుగా మారి తమ నటనతో ప్రాణం పోస్తున్నారు. ఈ సినిమాలు విడుదలైన తర్వాత ఈ ముగ్గురు యువ హీరోయిన్లు తమ పాత్రల్లో జీవించారంటూ ప్రతి ఒక్కరూ ప్రశంసిస్తారని ఆయా చిత్ర యూనిట్ సభ్యులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా తమిళ చిత్రపరిశ్రమలో ఇతర భాషలకు చెందిన హీరోయిన్లు ఆధిపత్యం చెలాయిస్తుంటారు. కోలీవుడ్ దర్శకులు సైతం అందానికి ప్రాధాన్యత ఇవ్వకుండా నటీనటుల ప్రతిభకు పెద్దపీట వేసి హీరోయిన్లను ఎంపిక చేస్తుంటారు. ఆ కోవలోనే మాలీవుడ్‌కు చెందిన యువ కథానాయికలకు దర్శకులు అవకాశాలు ఇస్తున్నారనే టాక్ వినిపిస్తుంది. అలా వచ్చిన అవకాశాన్ని కూడా ఈ యువ హీరోయిన్లు సద్వినియోగం చేసుకుంటూ సినీ రంగంలో స్థిరపడిపోతున్నారు.



# రెండింటిని ఏక కాలంలో..

సూపర్‌స్టార్ రజనీకాంత్ హీరోగా దర్శకుడు టీజే జ్ఞానవేల్ రూపొందిస్తున్న 'వేట్టయ్యన్'లో యువ నటి దుషార విజయన్ ఛాన్స్ దక్కించుకుంది. ఇటీవలే సినిమాలో తన పార్ట్ షూటింగ్ కంప్లీట్ చేసుకోగా డబ్బింగ్ కూడా పూర్తి చేసింది. తాజాగా ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ అ షూటింగ్ సమయంలో జరిగిన తన అనుభవాలను పంచుకుంది. 'వేట్టయ్యన్' చిత్రంలో తలైవర్‌తో కలిసి నటించాననే గర్వంతో పాటు భయం ఏర్పడింది. షూటింగ్‌కు ముందు రోజు ఏకంగా జ్వరమే వచ్చింది. ఆయనతో కలిసి నటించే సమయంలో ఒక వైపు జ్వరం, మరోవైపు ముచ్చెమటలు పట్టాయని తెలిపింది. పట్టరాని సంతోషం.. మరోవైపు భయం, ఆందోళన. ఈ రెండింటిని ఏక కాలంలో అనుభవించాను. అలాంటి మానసికస్థితిలో రజనీతో కలిసి నటించాను. ఇది ఒక కలగానే ఉంది. అలాగే, ఫహద్ ఫాజిల్‌తో కలిసి 'వేట్టయ్యన్' కోసం కలిసి చేయడం కూడా గొప్ప అనుభూతిగా ఫీలవుతున్నాను. అందుకే 'రాయన్' తరహాలోనే 'వేట్టయ్యన్' మూవీ కూడా నా కెరీర్‌లో నిలిచిపోతుంది' అని పేర్కొన్నారు. 'బోదై ఏరి బుద్ధి మారి' చిత్రం ద్వారా 2019లో చిత్ర పరిశ్రమలో అడుగుపెట్టింది నటి దుషారా విజయన్. ఆ తరువాత పా.రంజిత్ దర్శకత్వం వహించిన 'సార్పట్టా పరంబరై' చిత్రంతో నటిగా మంచి పేరు తెచ్చుకోవడంతో అవకాశాలు వరుస కట్టాయి. అలాగే 'నక్షత్రం నగర్గిరదు', 'కళువేత్తి మూర్కన్', 'అనీతి' వంటి చిత్రాల్లో నటించింది ఇటీవలే ధనుష్ హీరోగా వచ్చిన 'రాయన్' చిత్రంలో కీలక పాత్ర పోషించింది. ప్రస్తుతం రజనీకాంత్ హీరోగా తెరకెక్కుతున్న 'వేట్టైయాన్' లో, విక్రమ్ 'వీర ధీర శూరన్' చిత్రంలోనూ నటిస్తోంది.



# స్త్రీ-2 అడ్వాన్స్ బుకింగ్స్‌లో రికార్డు

రాజ్‌కుమార్ రావు, శ్రద్ధా కపూర్ జంటగా అమర్‌కౌశిక్ తెరకెక్కించిన కామెడీ హారర్ చిత్రం 'స్త్రీ 2' . ఆగస్టు 15న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. ఇప్పుడు దీనికి సంబంధించిన ఓ వార్త ప్రస్తుతం బాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. హిందీలో అడ్వాన్స్ బుకింగ్స్‌లో స్టార్ హీరోల సినిమాలను దాటేసింది. తాజాగా 'స్త్రీ 2' సినిమాకు అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ చేయగా.. బాలీవుడ్‌లో 'ఫైటర్', 'కల్కి 2898 ఏడీ'ల అడ్వాన్స్ బుకింగ్స్‌ల కలెక్షన్లను అది దాటేసింది. ఇప్పటివరకు రూ.20 కోట్లకు పైగా వచ్చినట్లు చిత్రబృందం పేర్కొంది. ఇదిలాగే కొనసాగితే.. తొలిరోజు కలెక్షన్లు కూడా ఈ సినిమాలను దాటేయడం ఖాయమని ట్రేడ్ వర్గాలు పేర్కొంటున్నాయి.






# యోగి మృతి తీరని లోటు

## సంతాపం ప్రకటించిన ప్రస్ క్లబ్

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జర్నలిస్ట్ యోగి రెడ్డి మృతి పాత్రికేయ రంగానికే తీరని లోటని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు అన్నారు. సోమవారం ప్రెస్ క్లబ్ లో వేముల నాగరాజు అధ్యక్షతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. మొదట దివంగత జర్నలిస్ట్ యోగిరెడ్డి, ఆయన కూతురు ఆద్యరెడ్డి మృతిపట్ల తీవ్ర సంతాపం తెలిపింది. అనంతరం సామాజిక మాధ్యమాల్లో ప్రస్ క్లబ్ కమిటీపై కొంతకాలంగా తప్పుడు ప్రచారాలు చేస్తున్న సభ్యుడు తక్కళ్లపల్లి శ్రీనువాస్ ఏ కత్తి శ్రీను పరిధి దాటి యోగిరెడ్డి ఆత్మహత్యకు క్లబ్ కమిటీనే కారణమంటూ పోస్ట్ చేయటాన్ని తీవ్రంగా పరిగణించింది. శ్రీనివాస్ ను సమావేశానికి పిలిచి వివరణ కోరిన అనంతరం సంతృప్తి చెందని కార్యవర్గం ఆయన సభ్యత్వాన్ని రద్దు చేస్తూ తీర్మాణించింది. ఏ సభ్యుడైనా కమిటీపై నిరాధార ఆరోపణలు చేసినా, తప్పుడు ప్రచారాలు చేసి కమిటీపై బురద జల్లే ప్రయత్నాలు చేసినా చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించింది. అనవసర మెసేజ్ లు పెట్టిన వారిని పిలిచి మాట్లాడాలని నిర్ణయించింది. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బోల్ల అమర్, ఉపాధ్యక్షులు గోకారపు శ్యాం, బొడిగె శ్రీను, కొడిపల్లి దుర్గాప్రసాద్, అల్లం రాజేష్ వర్మ, యంసాని శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీలు సంపెట సుధాకర్, పెద్దపల్లి వరప్రసాద్, వలిశెట్ట్ సుధాకర్, బూర్ల నరేందర్, పెడిచెట్టి విష్ణువర్ధన్, కార్యవర్గ సభ్యులు హరీష్, శ్రీకాంత్, నయింపాషా, వేణుగోపాల్, దిలీప్, సంజీవ్, రాజు, విజయ్ రాజ్ పాల్గొన్నారు.

### ఆర్థిక సాయం చేసిన డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి..

దివంగత జర్నలిస్ట్ యోగిరెడ్డి కుటుంబానికి బాసటగా చక్రవర్తి హస్పిటల్ ఎండీ డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి రూ.50వేలు ఆర్థిక సాహాయం అందించారు. యోగిరెడ్డి కుటుంబానికి అండగా నిలవటం తన బాధ్యతగా బావించిన డాక్టర్ వరుణ్ రెడ్డి ని ఈ సందర్భంగా జర్నలిస్టులను అభినందించారు. అభ్యుదయ వాదుల ఐక్యవేదిక ప్రతినిధులు సైతం తమవంతు సాయంగా రూ.5వేలు అందించారు. దాతలు ఎవరైనా సాయం అందించాలనుకుంటే ప్రెస్ క్లబ్ బాధ్యులను సంప్రదించాలని సూచించారు. ఆపద సమయంలో అండగా నిలిచిన వారికి ధన్యవాదాలు తెలియజేశారు.



# ఎస్సార్‌పై చర్యలు తీసుకోవాలి

## విద్యార్థి సంఘాల డిమాండ్

**వరంగల్ వాయిస్, సుబేదారి :** ఇటీవల హనుమకొండ జిల్లా హసన్ పూర్తిలోని ఎస్సార్ యూనివర్సిటీలో దిలీప్ కుమార్ అనే విద్యార్థిపై సీనియర్లు ర్యాగింగ్ కు పాల్పడి, దాడి చేయడం రాష్ట్ర వ్యాప్తంగా కలకలం రేపిందని, యూనివర్సిటీ యాజమాన్యం నిర్లక్ష్యంతోనే విద్యార్థిపై దాడి జరిగిందని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపించారు. ర్యాగింగ్ నిరోధక కమిటీని ఏర్పాటు చేయకుండా, విద్యార్థులకు అవగాహన కల్పించకుండా యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్న ఆరోపించారు. కాలేజీలో విద్యార్థులకు యాజమాన్యం అందుబాటులో లేకపోవడం వల్లనే ఇలాంటి దారుణాలు జరుగుతున్నాయన్నారు. అందుకే కాలేజి యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, యూనివర్సిటీ అటానమస్ హెూదా తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం డీఎంఎస్‌ఏ రాష్ట్ర అధ్యక్షులు దూడపాక నరేష్, టీఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కన్నం సునీల్ ఆధ్వర్యంలో గ్రీవెన్ సెల్ లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌ఎఫ్ జిల్లా నాయకులు వంశీ, డీఎంఎస్‌ఏ నాయకులు జీవన్ తదితరులు పాల్గొన్నారు.



# ఆదర్శ వివాహానికి ఎంపీ హాజరు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఆదర్శ వివాహం చేసుకుంటున్న నేదునూరి అపూర్వ – సముద్రాల శ్రీధర్ లకు వరంగల్ పార్లమెట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య శుభాకాంక్షలు తెలియజేశారు. భార్య భర్తల బంధం చాలా గొప్పదని ఆబంధాన్ని ప్రతీ ఒక్కరు కాపాడుకోవాలన్నారు.హనుమకొండలోని హరిత కాకతీయ హెూటల్ లో జరిగిన సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి కూతురు నేదునూరి అపూర్వ ఆదర్శ వివాహానికి కావ్య ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. తాను కూడా ఆదర్శ వివాహం చేసుకున్నట్లు ప్రకటించారు. మా నాన్న కడియం శ్రీహరి నేను ఆనందంగా ఉండాలని భావించి ఆదర్శ వివాహం జరిపించారన్నారు. స్పెషల్ యాక్ట్ ప్రకారం మ్యారేజ్ చేసుకున్నానన్నారు. నేను ఎంపీగా ఈస్థాయిలో ఉన్నానంటే అందుకు కారణం ఒకరు నా తండ్రి కడియం శ్రీహరి, మరొకరు నా భర్త నజీర్ అని ప్రకటించారు. భార్యాభర్తలు ఒకరినొకరు గౌరవించుకుంటూ జీవితంలో ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం హంటర్ రోడ్ లోని కోడెం కన్వెన్షన్ హాల్ లో డాక్టర్ సోమశేఖర్ కూతురు డాక్టర్ శివ రచన – నటరాజ్ వివాహానికి హాజరై నూతన వధూవరులకు ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియ జేశారు.

# కాశీ విశ్వేశ్వర స్వామికి అభిషేకం

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** కాశిబుగ్గలోని అతి పురాతనమైన శ్రీ కాశి విశ్వేశ్వర స్వామి ఆలయంలో శ్రావణ మాసం రెండో సోమవారాన్ని పురస్కరించుకొని 39 లీటర్ల పాలతో పరమశివునికి క్షీరాభిషేకం వైభవముగా నిర్వహించారు. ఉదయం అధిక సంఖ్యలో హాజరై భక్తుల సమక్షంలో మహాన్యాసం పూర్వక రుద్రాభిషేకం జరిపించారు. ఈ పూజా కార్యక్రమాల్లో నాగమల్ల పంచాక్షరయ్య, జిల్లా వెంకటేశ్వర్లు, వేముల నాగరాజు, పోషాలు, దాసరి ప్రకాష్, మౌటం శ్రీనివాస్, దాసి రమేష్, కూరపాటి రోజా తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్వామి వారికి అన్నపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా 400మందికి అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్, గుండేటి క్రిష్ణమూర్తి, మండల శ్రీరాములు, ఓరుగంటి కొమురయ్య, బోడకుంట్ల వైకుంఠం, బొమ్మగాని క్రిష్ణమూర్తి, ముచ్చర్ల ప్రభాకర్, మనుగొండ రఘు, ఆలయ పూజారులు గుండేటి రజనీకాంత్, మార్త దీపక్, మార్త మోహన్, అంకం కళ్యాణ్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రుణాలు రెన్యూవల్ చేసుకొనేలా ప్రోత్సహించాలి

## వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



**వరంగల్ వాయిస్, వరంగల్ :** పంట రుణాలు మాఫీ పొందిన రైతులకు వెంటనే రుణాలు రెన్యూవల్ చేసుకొనేలా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మొదటి, రెండో విడతల్లో రైతు రుణమాఫీ, రెన్యూవల్ పురోగతిపై బ్యాంకర్లు, వ్యవసాయ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెండు విడతల్లో లక్షన్నర రూపాయల వరకు చేపట్టిన రుణమాఫీ పథకంలో రైతులకు లబ్ధి చేకూరేలా చూడాలన్నారు. దీనిపై రైతులకు ఉన్న సందేహాలను నివృత్తి చేయాలని ఆదేశించారు. పంట రుణాలు పొందిన డబ్బులను వ్యవసాయ పనుల నిమిత్తం వాడుకునేలా రైతులకు చెల్లించాలన్నారు. బ్యాంకు అధికారులు రుణమాఫీ డబ్బులు ఇతర రుణాల కింద జమచేయకుండా సకాలంలో చెల్లించి రైతులకు ఉపయోగపడేలా చూడాలని సూచించారు. వ్యవసాయ విస్తరణాధికారి, వ్యవసాయాధికారులు, బ్యాంక్ అధికారులు రుణాలు రెన్యూవల్ పై రైతుల్లో అవగాహన కల్పించి ప్రోత్సహించాలని, పంట రుణాల రెన్యూవల్ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రీవెన్స్ లో స్వీకరించిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని తెలిపారు. రుణమాఫీపై జిల్లా వ్యాప్తంగా గ్రీవెన్స్ సెల్ కు నేటి వరకు 220 ఫిర్యాదులు రాగా వాటిని పరిష్కరించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా వ్యవసాయ అధికారి ఉషా దయాల్, లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజు , జిల్లా సహకార అధికారి సంజీవ రెడ్డి, వ్యవసాయ, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

# ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి : కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



**వరంగల్ వాయిస్, వరంగల్ :** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఖిలా వరంగల్ ఖుష్ మహల్ మైదానంలో కలెక్టర్ డీసీపీ రవీందర్, అదనపు కలెక్టర్ సంధ్యారాణిలతో కలసి స్వాతంత్ర దినోత్సవ వేడుకల ముందస్తు ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు తగు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో ప్రొటోకాల్ అనుసరించి సీటింగ్ ఏర్పాట్లను, స్టేజ్ ఏర్పాట్లు, తాగునీటి సరఫరా, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లను పటిష్టంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గౌరవ ముఖ్య అతిథితో జాతీయ పతాక ఆవిష్కరణ ఉన్నందున ఇందుకు సంబంధించి ఏర్పాట్లు, స్టేజి అలంకరణ, నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. స్వాతంత్ర దినోత్సవం వేడుకలకు విచ్చేసే ఆహూతులకు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వాటర్ ప్రూఫ్ టెంట్స్, తాగు నీరు, టాయిలెట్స్ ఏర్పాటు సీజేయలన్నారు. కార్యక్రమాలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణ వేణి, జిల్లా రోడ్ల భవనాల అధికారి రెడ్డి, తహసీల్దార్ నాగేశ్వర్ రావు, పోలీస్ అధికారులు, వరంగల్ మహా నగర పాలక సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com